**1986 అక్షయ దీపావళి కథల పోటీలో రు. 500లు బహుమతి పొందిన ఉత్తమ కథ**

**టకటకమని లాన్‌మోవర్ చేసే లయబద్ధమైన చప్పుడులో జలతరంగిణులేవినిస్తున్నాయ్‌చిట్టిబాబుకి! అసలు చిట్టిబాబు ఇంట్లో వీణ లేదు!**

**వీణే కాదు... సితారు... గితారు... తబలా... హార్మోనీ ఏవీలేవు! చిట్టిబాబుకి అసలు ఇల్లే లేదు! ఓ రేకుల షెడ్డుంది...! ఆ రేకుల షెడ్డైనా చిట్టిబాబుదీ కాదు... అతని నాన్న నర్సయ్యదీ కాదు... వాళ్ళిద్దరి దొరగారిది!**

**ఆ రేకుల షెడ్డులో కనీసం ఆ సితార్లు గితార్లూ వినిపించే రేడియోలూ, ట్రాన్సిస్టర్లూ, టేప్ రికార్డర్లూ కూడా లేవు... ఉన్నది ఎప్పుడూ ఓ మూలకి పడుండే లాన్‌మోవర్ మాత్రమే! అందుకే... ఆ లాన్‌మోవర్ చప్పుళ్ళలోనే చిట్టిబాబుకి జలతరంగిణులూ, సితార్లూ వినిపిస్తాయి.**

# లాన్‌మోవర్

## అవధానుల విజయలక్ష్మి

దుబ్బుగా... పిచ్చిగా పెరిగిన గడ్డిని నిమిషాల్లో చెకచెకా కత్తిరించేసి పిచ్చి అడివిలా పెరిగిన పచ్చికని పచ్చని వెల్వెట్ గుడ్డలా మార్చేసే లాన్‌మోవర్ చిట్టిబాబు కళ్ళకి ఎప్పుడూ ఓ అద్భుతమైన వస్తువే!... ఓ అపురూపమైన యంత్రమే! రోజూ సాయంత్రం ఓ గంటసేపు తోటంతా తిరిగి చూడడం దొరగారి దిన చర్య. అలా తిరిగి చూసేటప్పుడు ఏపది రోజులకో, పది హేను రోజులకో ఒకసారి లాన్స్‌లోని గడ్డి ఎక్కువగా పెరిగిపోయినట్టు కనిపిస్తే కత్తిరించేయమని ఆజ్ఞ ఇస్తారు... ఆ రోజు పండగే చిట్టిబాబుకి.

చిట్టిబాబు తండ్రి నరసయ్య దొరగారి తోటలో చెట్లకన్నిటికీ రోజూ నీళ్ళు పోస్తాడు... చెట్లకి గొప్పులు తవ్వుతాడు... బజార్నుంచి ఎరువులు తెచ్చివేస్తాడు... చెట్లకు చీడపట్టకుండా మందు జల్లుతాడు... తోటలో పూసిన రకరకాల పూలని అందంగా గుత్తికట్టి ఫ్లవర్ వాజ్‌లో పెట్టడానికి దొరసానమ్మకి అందిస్తాడు... ఇంటివెనక కాసిన రకరకాల నవనవలాడే కూరగాయల్ని బుట్టల్లో నింపి వంటింట్లో పెడతాడు.

కాని ఈ పనులు వేటిలోనూ చిట్టిబాబుని వెయ్యి పెట్టనివ్వడు!

"నువ్వెళ్ళు బిడ్డ! సదూకునే టోడివి... గీ పన్లు నీ కెందుకు... పో... బోయి సదువుకో!" అని కసురు తాడు. కాని లాన్‌మోవర్ నడపవలసొచ్చినప్పుడు మాత్రం కొడుకుని అడ్డు పెట్టలేదు నర్సయ్య! ఆ విషయంలో ఎవరినీ లక్ష్యపెట్టడు చిట్టిబాబు! ఆ పని మాత్రం తనదే! లాన్‌మోవర్‌ని ఓ సారి తోటంతా తిప్పాక పాదాలకి మెత్తమెత్తగా, మెత్తమెత్తగా తగిలే పచ్చిక



### రచయిత్రి గురించి

పుట్టింది, పెరిగింది ఆంధ్రరాష్ట్రంలోనే అయినా సామాన్య గృహిణి నుంచి క్లాస్ ఎకౌంటెంట్‌గా ఎదిగి బాధ్యతాయుతమైన ఉద్యోగినిగా నాగపూర్ మారాను. వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్‌లో ఎకౌంటెంట్ ఉద్యోగం మానసిక పరిధుల్ని పెంచితే ఈనాడు మీరిచ్చిన బహుమతి రచయిత్రిగా నా బాధ్యతని పెంచింది.

ఇంతవరకు వివిధ పత్రికల్లో యాభైవరకు కథలు వచ్చాయి. 1984 దీపావళి కథల పోటీలో ఆంధ్ర పత్రిక వారిచ్చిన ప్రథమ బహుమతి, 1986 దీపావళి కథల పోటీలో మీరిచ్చిన 'ఉత్తమ కథ' బహుమతి నా జీవితంలో వెలుగుదివ్వెలే!

చిన్నప్పటి నుంచీ ఏదో వ్రాయాలనే తపనను ప్రోత్సాహమిచ్చినవారు నాన్నగారు శ్రీ సామవేదుల సీతారామ శాస్త్రిగారూ, అమ్మ శ్రీమతి వెంకటరత్నం గార్లయితే, వివాహమయ్యాక నా భర్తగారు శ్రీ వారు జగన్నాథరావుగారు చేయూతనిచ్చారు. రోజుకో కథ చెప్పమని వేధించే అమ్మాయి శ్రీదేవి, అబ్బాయి శ్రీనాథ్ వాళ్ళ నాన్నగారికి తమ సహకారాన్ని శాయశక్తులా అందించారు.

అభిమాన రచయిత స్వర్గీయ శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారు. వారితో బాటు శ్రీ రా.వి. శాస్త్రి, చలం, బుచ్చిబాబు, ఒర, రంగనాయకమ్మ, పద్మరాజు, చండీదాస్ కూడా. రాయడం కంటే ఎక్కువగా చదవా లన్న తహతహను ఉద్యోగం, ఇల్లూ, పిల్లలూ- ఈ మూడు బాధ్యతలూ చల్లార్చడం లేదు.

ఆంధ్రజ్యోతి వారపత్రికకి కృతజ్ఞతలు.

— అవధానుల విజయలక్ష్మి

గమ్మత్తుగా... హాయిగా... మత్తుగా వుంటుంది చిట్టిబాబుకి... ఇంటిచుట్టూ వున్న ఆ పచ్చికే కాదు...

ఇంట్లోపలి కదుకుపెట్టగానే పాదాల్ని గిలిగింతలు పెట్టే మెత్తని వాల్-టు-వాల్ కార్పెట్లూ... కూర్చునే సరికి లోపలికి కూరుకుపోయేటంత మెత్తని కుషన్ కుర్చీలూ... చెయ్యి వెయ్యగానే ఆ చేతికి పట్టుకుచ్చులా బొచ్చు తగిలే కుక్క పిల్లలూ... ఒక్క పిసరు చప్పుడు కాకుండా ఖరీదైన రబ్బరు స్లిప్పర్లలో అటుఇటు తిరిగే మనుష్యులూ... వాళ్ళ నోళ్ళలోంచి వస్తున్నాయో... ఏ దేవలోకంలోని దేముడి నోటిలోంచి వస్తున్నాయో తెలియనంత మెత్తగా వినబడే మాటలూ...

అన్నీ కూడా... ఎంతో మెత్తమెత్తగా... చల్లచల్లగా... గమ్మత్తు గమ్మత్తుగా వుంటాయి చిట్టిబాబుకి.

అయితే ఈ రోజు మాత్రం ఇంకో వస్తువు స్పర్శ కూడా ఎంతో హాయిగా... చల్లగా అనిపిస్తోంది చిట్టిబాబుకి. అదో న్యూస్ పేపర్! అందులో ఆ రోజే వచ్చిన ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ రిజల్ట్సు వున్నాయి. పేజి నిండుగా వున్న నెంబర్లలో .ఓ నంబర్ కింద ఎర్రని ఇంకుతో అండర్‌లైన్ చేసుంది. ఓ చేత్తో లాన్‌మోవర్‌ని తోస్తూనే ఇంకో చేత్తో పేపర్ని పట్టుకొని నూటపదోసారి ఆ నంబర్ని చూసుకొన్నాడు చిట్టిబాబు. చూసుకొంటున్న కొద్దీ అలలలలలుగా అతని పెదవుల మీద చిరునవ్వు ఊరి వస్తూనే వుంది! మనస్సులో జలతరంగిణుల మోత మధురంగా వినిపిస్తూనే వుంది. లాన్ మోవర్‌ని నడుతువున్న చేతులవైపు ఆప్యాయంగా చూసుకొన్నాడు చిట్టిబాబు. ఈ చిన్ని మెషిన్‌ని నడిపే ఈ చేతులే రేపు పెద్ద పెద్ద మెషీన్లని డిజైన్ చేస్తాయి... చెప్పుల్లేకుండా చిన్న రేకుల షెడ్డులో ఇటు అటు తిరిగిన ఈ కాళ్ళే రేపు పెద్దపెద్ద ఫ్యాక్టరీల తాలూకూ షెడ్లలో బూట్లు టకటక లాడించుకుంటూ తిరుగుతాయి. ఇదంతా... ఇదంతా ఆ దొరగారి చలవకాదూ?

ఈ రోజు దొరగార్ని తలచుకొంటే ఇంత హాయిగా వుంది కాని... అయిదేళ్ళ క్రితం తను ఆ బంగళాలో కదుగు పెట్టేముందు ఎంత భయపడ్డాడు!

అయిదేళ్ళ క్రితం ఈ ఊరికి బయల్దేరి వచ్చేముందు తండ్రి అన్న మాటలు తనకు బాగా గుర్తే!

** ** ** **

"ఓరేయ్ పోరగా! మనం బోయెడిది గొప్పోల్ల బంగ్లాకు! గొప్పోల్ల బంగ్లాకు పోవుటంటే ఎరికేనా? కత్తిమీద నదుసుటసొంటిదే! జరంత పాదం గట్టిగా మోపితివా పాదం కసుక్కున తెగుద్ది... జరంత తేలిగ్గా వేస్తివా జారి కిందబడి పోతవ్!... జాగత్తరోయ్ బిడ్డా!"

తండ్రి అలా చెప్పగానే ఎంత భయం వేసిందో! ఆ పెద్ద బంగ్లా మెట్లు ఎక్కుతుంటేనే గుండెలు దడదడలాడిపోయాయి... కాళ్ళు వణికిపోయాయి... దొరగారంటే సినిమాల్లో చూపించినట్లు పెద్ద పెద్ద బుంగమీసాల్తో... ఖరీదైన సఫారీ సూట్‌తో... చేతిలో పైప్‌తో... కాళ్ళకి సూది బూట్లతో... మేఘ ఘర్జనలాంటి గొంతుతో వుంటారనుకొన్నాడు. కానీ అలా లేనే లేరు...

మల్లెపూవులాంటి తెల్లని పోలిస్టర్ పైజామా లాల్చీ



వేసుకొని మెత్తని రబ్బరు స్లిప్పర్లతో వున్నారు.

"ఏం నర్సయ్యా వచ్చేశావన్న మాట! మంచి పని చేశావ్ లే! దక్షిణం వైపున్న ఆ మామిడితోట ఇక కాపుకు ఎలాగూ పనికిరాదు. అందుకే అమ్మేశాను. పదేళ్ళనించి పాపం ఆ తోటని కనిపెట్టుకున్నావ్! ఒక్కసారిగా ఉద్యోగం పోతే నీకు మాత్రం ఎలా? అందుకే నీకిష్టముంటే ఇక్కడే పనిచెయ్యొచ్చు రమ్మని రాశా!" మెత్తని చిరునవ్వుతో అన్నారు దొరగారు.

"బాంచన్! నువ్వు పిల్వకుంటె తిండికి లేక సచ్చేటోడిని... ఇగో గీ పోరడికి తల్లి లేదు... ఈడ్ని నేనే పెంచాల... నువ్వు మామిడితోట అమ్మినవని తెల్సినంక బేజారయిపోయిన దొరా! నీ కడుపు సల్లగుండ! గీడనే నౌకిరీ ఇప్పిస్తివి... నిన్ను దేముడు సల్లగా సూడ!" దొరగారి కాళ్ళమీద పడ్డాడు నర్సయ్య. పన్నెండేళ్ళ చిట్టిబాబు కళ్ళప్పగించి చూస్తూ వుండిపోయాడు.

"వీడు నీ కొడుకా? స్కూల్లో వేశావా? చదువుతున్నాడా?"

"అవు బాంచన్... గిస్కూల్ల నేసిన... మొన్న ఏడు పాసయిండు... సబ్బిలిక్కో గదేందో... అండ్ల... అండ్ల... ఒరే సెప్పరా పోరగా!"

"మొన్న సెవెన్త్ కామన్ ఎగ్జామ్స్‌లో డిస్ట్రిక్ట్ సెకెండొచ్చిన దొరా!" వినయంగా అన్నాడు చిట్టిబాబు. ఒక్క క్షణం చిట్టిబాబుకేసి నిశితంగా గుచ్చిగుచ్చి చూశారు దొరగారు. ఒక్క క్షణమే! ఆ తర్వాత ఆయన పెదవుల మీదికి మెత్తని చిరునవ్వు వచ్చేసింది. "గుడ్... వెరీగుడ్... పల్లెటూరి స్కూల్లో చదువుకుంటూ కూడా డిస్ట్రిక్ట్ సెకండ్ వచ్చావంటే బాగా తెలివైన వాడివన్న మాట! నర్సయ్యా నువ్వు నిజంగా గర్వపడాలోయ్ మీ వాడిని చూసుకొని!... ఇప్పుడు వీడినేం చేద్దామనుకొంటున్నావ్?"

"ఏమీ అనుకోలె దొరా! ఈడ నేను తోట పని జేస్కుంట గద! నాకు మదద్ చేస్తడు" "ఇంకా నయం! ఏ బస్టాండులోనో మూటలు మోస్తాడనలేదు! కామన్ ఎగ్జామ్స్‌లో అంత మంచిమార్కులొచ్చినవాడిని చదువు మానిపిస్తావా? అసలా మాటనడానికి నీకు నోరెలా వచ్చిందయ్యా?" కసిరారు దొరగారు. ఆ కసురూ మెత్తగానే వుంది. "దొరా! ఆడ స్కూల్ల ఫీజులు, గీజులు లేకుండె. అందుకే ఏడు దన్క సదివించిన! ఈడ గిస్కూల్ల సైసల్ గట్టాలంట... గంతంత దూరం బస్సుల్ల పోవాలంట. గీటన్నిటికి నా కాడ పైసలెయ్యి దొరా!... గరీబోల్లం...చేతికొచ్చిన పైసలు పొట్టకే సరిపాయె!" "ఫీజులు కట్టుకోమని ఎవరు నిన్నడిగారయ్యా! ఫీజులు... బస్సు చార్జీలు... పుస్తకాలు... వీటన్నిటి ఖర్చు ఇకమీదట నాదే! తోట పనిచేసుకొంటూ రోజూ పిల్లాడు స్కూలు కెళ్ళేట్లు చూసుకోనే పని నీది. ఇకపోతే నీ కొడుకు బాధ్యతల్లా బాగా చదువుకోడమే! తెలిసిందా?"

"బాంచన్ నీ కాల్మొక్త... బగమంతుడివి దొరా!" అంటూ మరోసారి నర్సయ్య దొరగారి కాళ్ళమీద పడ్డాడు. ఈ సారి చిట్టిబాబు బిత్తరపోయి నిల్చొని చూస్తూ వుండిపోలేదు. తనూ ఎంతో భక్తిగా దొరగారి కాళ్ళమీద పడ్డాడు. చేత్తో అతి మృదువుగా చిట్టిబాబు తల నిమురుతూ అన్నారు దొరగారు "బాబూ ! లే! ఈ క్షణంనుంచీ నువ్వూ నా కొడుకుతో సమానమే! లే... లేచి బుద్ధిగా చదువుకో! అప్పుడే నాకూ, నీ తండ్రికీ గర్వంగా వుంటుంది!" దొరగారి మాటలు అప్పుడు వింటుంటే ఎందుకో తనకు అతిమెత్తగా వున్న పరుపు మీద పడుక్కొని లోపలికి కూరుకు పోతున్నట్లూ... కూరుకు పోతున్న ఆ మెత్తని పరుపులోంచి బయటకు రాలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లూ... ఒంటినిండా చుట్టుకుపోయిన ఆ పరుపు మెత్తదనంలో ఊపిరాడనట్లూ అనిపించింది. అదంతా ఒక్క క్షణమే! ఆ తర్వాత మామూలుగా అయిపోయాడు. ఆనందం ఉరకలు వేసింది.

దొరగారు మాట తప్పలేదు! పైగా తామిద్దరూ వుండడానికి ఇంటి వెనకనున్న రేకుల షెడ్ ఇచ్చారు... నర్సయ్యకి నెలకో వంద రూపాయిల జీతమిస్తారు... ఇకపోతే బంగ్లాలో మిగిలిన అన్నం కూరలూ ఎలాగూ వున్నాయ్. తినడానికి తిండి... వుండడానికో సల్లని నీడ... ఇవన్నీ కాక చిట్టిబాబు చదువుకయ్యే ఖర్చు... వాళ్ళిద్దరి దృష్టిలో దొరబాబుని దేముణ్ణి చేసేశాయి. ఎనిమిదో క్లాసు రిజల్ట్సొచ్చాయి. క్లాసుకి ఫస్టు రాంకొచ్చాడు చిట్టిబాబు. "ఎనభై పర్సెంటా?... వెరీగుడ్... టెంత్ పబ్లిక్‌లోను, ట్వెల్త్ పబ్లిక్‌లోను ఇలాగే మార్కులు తెచ్చుకోవాలి! తెలుసా?" అన్నారు దొరగారు ప్రోగ్రెస్ రిపోర్ట్ చూస్తూ.

"ఇదంతా మీ దయ దొరా!" అన్నాడు చిట్టిబాబు కృతజ్ఞతగా.

"ఈ వేసవి సెలవుల్లో ఏం చేద్దామనుకొంటున్నావ్?"

"ఏమీ అనుకోలేద్దొరా! నాయనకు పన్లలో మదద్ చేస్తా"

"చూడు చిట్టిబాబూ! నీది చాలా చురుకైన బుర్ర... అలా చురుకైన బుర్రలెప్పుడూ ఖాళీగా వుండకూడదు. నీలాంటివాడి మెదడెప్పుడూ పనిచేస్తూనే వుండాలి... అలా చేస్తున్న కొద్దీ అది మరీ పదునెక్కుతుంది! ఏమంటావ్?" "అవున్దొరా!" దొరగారేమంటున్నారో తెలియకపోయినా తలూపుతూ అన్నాడు చిట్టిబాబు. "అవునా? అందుకే నీకు కొత్తకొత్త విషయాలు నేర్చుకొందికి అవకాశమిస్తున్నాను. మన ఆఫీసు వ్యవహారాలన్నీ ఆ గుమస్తాగారు... అదే ఆ రామస్వామి గారు చూస్తారు కదా! నువ్వెళ్ళి ఆయన ఏమేం పనులు చేస్తారో అబ్జర్వ్ చేయకూడదూ? చదువంటే కేవలం పుస్తకాల్లో వున్నదే కాదు కదా? వెళ్ళు... వెళ్ళి నీకాసక్తిగా వుంటే ఆయన చేసే పనులు చూడు... నీకు కావాలంటే నేర్చుకో! ఏం?"

"అలాగే దొరా!" సంతోషంగా అన్నాడు చిట్టిబాబు. నిజానికి కొత్త విషయాలు నేర్చుకోవాలంటే చిట్టిబాబుకు సరదానే! చురుగ్గా వుండే చిట్టిబాబు మెదడు చదువంతా అయిపోయాక... ఇంకా ఇంకా దేనికోసమో ఆత్రుత పడుతుంటుంది! అందుకే దొరగారు ఆ మాటచెప్పగానే ఖాళీ కడుపుకి మిఠాయి పెట్టినట్లయింది చిట్టిబాబుకి. "థాంక్సు దొరా!" అన్నాడు చేతులు జోడిస్తూ.


"దొరా కాదు... కావాలంటే సార్ అను. ఇకనుంచీ నీ మాటలు కూడా మార్చుకోవాలి...అలవాట్లూనూ!"

"అలాగే దొ... సార్!"

ఆ విధంగా దొరగారి ఆఫీస్ రూంలో కూడా ప్రవేశం లభించేసింది!

నిజంగానే ఎన్నెన్నో కొత్త విషయాలు తెలిశాయి. దొరగారికి ప్రతి ఊర్లోనూ ఓ ఇల్లుంది... ఎన్నెన్నో పొలాలున్నాయి... ఎన్నో కంపెనీల్లో షేర్లున్నాయి. రకరకాల టాక్సులు... అవి కట్టవలసిన తేదీలు... సరిగ్గా ఆ సమయానికి మెచ్యూర్ అయ్యే రికరింగ్ డిపాజిట్లు... ప్రతి నెలా అన్ని ఇళ్ళనుండీ వచ్చే అద్దెలూ... ఇంట్లో పనివాళ్ళ జీతాలు... నెలనెలా అయ్యే ఖర్చుల తాలుకు ఎక్కౌంట్లూ... ఎన్నో... ఎన్నెన్నో...

మంచి ఆకలిమీదున్నవాడు ఆవురావురుమని భోజనం చేసేసినట్లు చిట్టిబాబు మెదడు ఆవురావురుమని విషయాలు బుర్రకెక్కించేసుకోసాగింది.



ఇప్పుడు తండ్రికి తోటపనిలోనే కాదు... గుమస్తా గారికి ఆఫీస్ పనుల్లోనూ సహాయం చేసే స్థితికొచ్చాడు చిట్టిబాబు. ఇంటికొచ్చిన స్నేహితులకి చిట్టిబాబుని చూపించి అతని తెలివితేటల గురించి చెప్పేవారు దొరగారు.

"మీ కేమిటిసార్! నిజంగా మీలా ఎవరు చెయ్యగలరు చెప్పండి? ఓ వైపు కుర్రాడికి చదువు చెప్పిస్తున్నారు. ఇంకోవైపు ఆఫీసు పన్లూ నేర్పిస్తున్నారు! రియల్లీ యూ ఆర్ గ్రేట్!" అని ఎవరైనా అంటే...

"నేను చేసిందేముంది! వజ్రం నా దగ్గరికొచ్చింది! సానబట్టానంతే!" అనేవారు. అంతమంది ముందు తనను పొగుడుతుంటే మొహమాటమూ వేసేది! గర్వమూ వేసేది! ఎనిమిదో క్లాసు నేసవి సెలవుల టైముకి గుమస్తాగారు సెలవులకి ఏ పది రోజుల గురించో పదిహేను రోజుల గురించో ఊరికెళ్ళినా... తనే స్వయంగా ఆఫీసు నడుపుకొనే స్థితికొచ్చాడు!

తొమ్మిదో క్లాసు మధ్యలో గుమస్తాగారు ఆఫీసుకు రాడం మానేశారు.

"నీకు క్రమంగా అధికారం ఎక్కువ చేస్తున్నానని కోపంగా ఉందోయ్ గుమస్తా గారికి... అందుకే రాడం మానేసినట్లున్నారు... కొన్నాళ్ళు నువ్వు మానేజి చెయ్యగలవా?" అడిగారు దొరగారు.

"అంతకంటేనా సార్! అసలు నన్ను మనిషిని చేసింది మీరు! ఇవన్నీ నాకు తెలియకపోతే... పరీక్షల్లో ఎన్ని మార్కులొచ్చినా ఏం లాభం? కేవలం పుస్తకాల పురుగ్గానే మిగిలిపోయే వాడిని... నాకు ప్రపంచం అంటే చూపించారు. వ్యాపారం అంటే ఏమిటో చూపించారు... ఎందుకు చెయ్యను సార్!" అన్నాడు చిట్టిబాబు ఉద్వేగంగా.

"కొన్నాళ్ళు కష్టపడవోయ్! త్వరలోనే నిన్ను ఆఫీసు సూపరింటెండెంట్‌ని చేసి నీకు అసిస్టెంటుగా ఓ గుమస్తాని వేస్తాను... నువ్వు మాత్రం ఎన్నాళ్ళని చేయ గలవు! కుర్రాడివి... పైగా నీ చదువు నీకుంది!" అన్నారు దొరగారు.

తనకి అధికారం ఇచ్చారని గుమస్తాగారు అసూయ పడడం... తనని ఆఫీస్ సూపరింటెండెంట్‌ని చేసి ఓ అసిస్టెంట్‌ని కూడా ఇవ్వడం... ఈ మాటలే తనకి థ్రిల్లింగ్‌గా అనిపించాయ్. ఓ సింహాసనం మీద కూర్చో పెట్టినంత గర్వపడ్డాడు.

ఇప్పుడు దొరగారింటికి ఎవరొచ్చినా చిట్టిబాబుని పరిచయం చేసే పద్ధతి మారిపోయింది. "ఇదిగో ఇతను మా ఓ.ఎస్." అనే వారు! తొమ్మిదో క్లాసు చదివే తను పొంగిపోయేవాడు.

గుమస్తా గారికి దొరగారు ఎంత జీతమిచ్చేవారో తెలియదు! కాని చిట్టిబాబు ఆ విషయమే ఆలోచించ లేదు. తనొక్కడే రోజుకో మూడు నాలుగు గంటలు కూర్చొని అతిసులువుగా చేసే పనికి దొరగారు ఓ అసిస్టెంట్‌ని ఇస్తారని చెప్పిన విషయమూ మరిచి పోయాడు.

తనను చదివిస్తున్నారు... వుండడానికి నీడ నిచ్చారు... కడుపునిండా తిండి పెడుతున్నారు... తాను ఈ చిన్న సాయం చేయలేడా?

అంతేకాక... అంతేకాక... మరో ఆశ మనస్సు మారుమూలల్లో... చిట్టిబాబు మనస్సుకి ఏదో తీరని దాహం... అంతులేని ఆకలి... ఇంకా ఏదో... ఏదో... కావాలనే తపన...

ఆఫీసు పనులు ఎంత క్షుణ్ణంగా నేర్చేసుకొన్నా... క్లాసు పుస్తకాలు ఎంత చదివేసినా అవన్నీ ఆకలితో నకనకలాడే వాడికి పంటికింద నక్కినలుకులే అయ్యాయి చిట్టిబాబుకి... తను ఇంజనీరింగ్ చదవాలి! అది చిట్టిబాబు మనస్సులో కొమ్మలూ, రెమ్మలూ వేసిన కోరిక! ఆ చదువు ప్రొఫెషనల్ కోర్సు మీద మోజు వల్ల కాదు! సంఘంలో సలుకుబడి కోసమూ కాదు! లక్షల కొద్ది కట్నం కోసమూ కాదు! అనుక్షణమూ తన మెదడులోని ఆకలి చల్లారాలంటే... మనస్సులో రగులు కొంటున్న తపనకి తృప్తి కలగాలంటే... తన మెదడుకి తనివితీరా పని కల్పించాలంటే... ఆ కోర్సొక్కటే మార్గం! అదే తన జీవితాశయం... అదే తన ఏకైక లక్ష్యం!... దొరగారు తనని ఓ చిన్న కుర్రాడి నుంచి మనిషిగా చేశారు... ఓ మనిషినుంచి మేధావిగా చేస్తారు! అవును!

ఆ ఆశే... రోజుకి పద్నాలుగు గంటలు తన చదువుతోనూ, ఆఫీసు పనితోనూ మెదడుని శ్రమ పెట్టినా... మరో నాలుగ్గంటలు తోట పనిలో తండ్రికి సాయం చేస్తూ శరీరాన్ని శ్రమ పెట్టినా... తనని అలిసిపోనివ్వకుండా చేసింది...

రోజుకి పద్దెనిమిది గంటల విశ్రాంతిలేని పనుల్లో కూడా తనకు ఆనందాన్నిచ్చేది రెండే రెండు పన్లు... దొరగారి ఇంటిలోని ఏ మెషినో, ఎలెక్ట్రిక్ సామానో చెడిపోతే దానిని రిపేర్‌కిచ్చే ముందర తన షెడ్డుకి తెచ్చి పార్టులువిప్పి చూడడం పది పదిహేను రోజులకోసారి లాన్‌మోవర్‌తో లాన్ అంతా మోవ్‌చేసి పచ్చికమీద పచార్లు చేయడం... మొదటిది మెదడులోని తపన చల్లారిస్తే... రెండోది మనస్సులోని తపన చల్లార్చేది! ఇన్నాళ్ళకి... ఇన్నాళ్ళకి... టెన్తు... ట్వెల్తు కూడా స్టేటు రేంకుల్లో పాసయి... ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లో కూడా పాసయి పోయాడు...

ఇన్నాళ్ళ తన తపస్సుకు ఫలం లభించే రోజు వచ్చేసింది... అవును వచ్చేసింది!

** ** ** **

నడుపుతున్న లాన్‌మోవర్‌ని ఆపేసి చేతిలో పేపర్‌తో ఉత్సాహంగా బంగళాలోకి నడిచాడు చిట్టిబాబు.

"రావోయ్ రా! ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ రిజల్ట్సు వచ్చేశాయుట కదా!" ఎప్పట్లాగే మెత్తగానే అడిగారు దొరగారు.

"అవును సార్! లిస్టులో మెరిట్ ప్రకారం ఆరో నెంబరే సార్ నాది! స్కాలర్ షిప్ తప్పక వస్తుందను కొంటున్నా!"

"గుడ్... వెరీగుడ్... అయితే ఇక్కడి పనులన్నీ ఒదిలేసుకొని వెళ్ళి ఇంజనీరింగ్ చదవడానికే నిశ్చయించు కొన్నానంటావ్?" నక్కని సంగీతంలో చిన్నఅపశ్రుతిలా



ప్రసిద్ధ సినీ గేయ రచయిత, జానపద కవి శ్రీ కొసరాజు రాఘవయ్య చౌదరి 27-10-86న స్వర్గస్థులయ్యారు.

## జానపద కవికి నివాళులు

కొసరాజు
కాడతడు
రసరాజు
రాజు కాడతడు
రైతుబిడ్డ
రైతుజన విధేయుడు
రాఘవయ్య

జనపదుల నుండి
జానపద మెరిగి
జాను తెనుగు నేర్చిన
రైతుజన విధేయుడు
రాఘవయ్య

అభ్యుదయమె తెలుసుగాని
అశ్లీల మెరుగడు రచనలందు
ఆడంబర మెరుగడు జీవితమందు
అరమరికలు లేవు మాటలందు
కారులున్నా కాలి నడకలె తెలుసు
కరదీపిక సాహిత్యమందు
రైతుజన విధేయుడు
రాఘవయ్య

అంజలి ఘటింతు ఆత్మశాంతికై

ఈడ్పుగంటి లక్ష్మణరావు

వినిపించిందా మాట!

"అవును సార్! నా జీవితాశయమూ అదే కదా సార్!" ఆరాటంగా అన్నాడు.

"ఓకే... నువ్వు పట్నంలో వుండి చదువు కొంటావ్! నీ తండ్రి డినేం చేస్తావు? నీతోబాటు పట్నం తీసికెళ్తావా?"

"అదెలా సార్!"

"తీసికెళ్ళలేవు... ఒక్క ఏడూ, రెండేళ్ళూ కాదు... నాలుగేళ్ళు... నిన్నే కళ్ళలో పెట్టుకుని పెంచిన నీ తండ్రి పనంతా ఒక్కడే చేసుకొంటూ బిక్కు బిక్కు మంటూ వుండాలి! అసలిప్పటికే అతని ఒంట్లో శక్తంతా క్షీణించి పోయింది... ఇక నువ్వు కూడా లేకుండా ఎన్నాళ్ళుండగలడు?"

"నాలుగేళ్ళే కద్సార్! అప్పటికి నా చదువైపోతుంది! ఉద్యోగమొస్తే నాన్నని తీసుకుపోడమేగా?"

"పిచ్చి పిల్లాడా! ఇలా చదువైపోగానే చేతిలో బెల్లం ముక్క పెట్టినట్లు అలా ఉద్యోగం వచ్చేస్తోందను కొన్నావా? నీలాంటి తెలివైన వాడికిఏవేవో చదివేయాలని వుంటుంది కాని ఒక్క విషయం చెప్తా వింటావా? ఈ ప్రొఫెషనల్ కోర్సులన్నీ ఉత్త ట్రేజ్! ఎర్రగా వుండి నోరూరించే మేడి పళ్ళలాంటివి! ఎంత చదివినా తీరా ఉద్యోగంలో చేరాక చదివిన చదువుకీ...చేసే ఉద్యోగానికీ సంబంధం వుండదు!..."

"కాని సార్... నేను ఉద్యోగం కోసం..."

"నాకు తెలుసు, నువ్వు ఉద్యోగం కోసం చదవడం లేదు... చదువు కోసమే చదువుతున్నావ్! కాని చదువు కోసమే చదవదలచుకుంటే ఇటు ఇంత ఖర్చూ పెట్టీ... అటు అంత దూరమూ వెళ్ళి ఆ చదువే చదవక్కర్లేదు... ఇంటిలో కూర్చునే చదువుకో గల్గిన కోర్సులే ఎన్నో వున్నాయ్! బుర్రలేని వాళ్ళకీ, బద్ధకస్తులకే ఈ కాలేజీలు! నీలాంటి వాళ్ళక్కాదు! మా వాడిని యాభై వేలు డొనేషన్ ఇచ్చి మరీ ఇంజినీరింగ్‌లో ఎందుకు జాయిన్ చేశానంటావ్? వాడిని కాలేజీలో చేర్చకపోతే... అసలే బద్ధకస్తుడు... ఇంట్లో చదవడు! ఇన్నాళ్ళూ నేనూ ఓ పొరపాటు చేశాను. ఏదో కుర్రాడివి ఉత్సాహంగా పని నేర్చుకొంటున్నావనుకొన్నానే కాని... నీ ఆఫీస్ పనికి ఓ జీతమంటూ నిర్ణయించాలన్న ఆలోచనా రాలేదు... నువ్వు కావాలంటే చెప్పు... ఇంత జీతం అని ఇద్దరం నిర్ణయించుకొందాం... ఆఫీస్ పని చేసు కొంటూనే ఏ కాప్టింగో ప్రైవేటుగా చదువుకో వచ్చు..."

"సార్! ఆఫీస్ పనికి జీతం అన్నమాట మీరు చెప్పేదాకా నాకు తోచనేలేదు సార్! మీరు నన్ను మీ కొడుకులాగే చదివించారు... నేను ఆ పనంతా నా పనే అనుకొని చేశాను. ఇప్పుడైనా ఇంజినీరింగ్‌కయ్యే ఖర్చు మిమ్మల్ని భరించమనడం భావ్యమూ కాదు... ఉచితమూ కాదు... ఎలాగూ స్కాలర్‌షిప్ వస్తుంది. కాని వచ్చేసరికి ఓ ఆర్నెల్లు పడుతుంది! ఈ ఆర్నెల్లకు అయ్యేఖర్చూ... మొదటగా కట్టే ఫీజులూ, డిపాజిట్లు వీటన్నింటికీ కనీసం అయిదారు వేలు కావాలి సార్!... మీరు నాకు ఆ డబ్బు అప్పుగా ఇస్తే... మీకు నెలనెలా ఇంతని స్కాలర్‌షిప్ వచ్చాక తీర్చేస్తాను సార్!... ఒక వేళ డబ్బు చాలకపోతే ఏదైనా పార్ట్ టైం జాబ్ చేస్తాను సార్!"

కోపంగా చూశారు దొరగారు! అదే కోపం! మొట్ట మొదటి రోజు చూసిన మెత్తటి కోపం!

"చూడు చిట్టిబాబూ! అప్పు అన్న మాట నాదగ్గర ఎత్తకు... నా బాంకులో డబ్బుంటే ఈ క్షణం నీకు పదివేలకు చెక్కు రాసిస్తాను... ఆ తర్వాత నువ్వు అప్పు తీర్చడం మాటటుంచు... ఓ నాలుగేళ్ళ పాటు మొహం చూపించడం మానేసి... ఆ తర్వాత నీ డిగ్రీ సర్టిఫికెట్టు తెచ్చి చూపిస్తే చాలు... సంతోషిస్తాను. ఎందుకు? నా ఇంట్లో పెరిగిన కుర్రాడు ఇంతవాడైనందుకు! కానీ... కానీ నీకూ తెలుసు అబ్బాయి చదువుకి మొన్ననే యాభై వేలు డొనేషన్ కట్టాను. నీ చేతుల్తో నువ్వే చెక్కు రాసి నా చేత సంతకం చేయించావు. ఇకపోతే పదిరోజుల క్రితం రంగనాథం కూతురి పెళ్ళికి సాయం చేయమని ఎంతో బతిమాలితే... చిన్ననాటి స్నేహితుడు కాదనలేక ఆ డబ్బు పంపాను... ఫిక్సెడ్ డిపాజిట్లన్నీ క్లోజ్ చేసి యాభైవేలకి డ్రాఫ్టు తీసింది నువ్వే! ఆయనకి లెటరు టైపు చేసిందీ నువ్వే! మరో మూడు నాలుగు నెలలకి ఇంటి ఖర్చులకీ, పనివాళ్ళ జీతాలకీ సరిపడ్డ డబ్బు మాత్రం బాంకుల్లో వుందనీ నీకూ తెలుసు! ఇక నువ్వే ఆలోచించుకో! నువ్వేం చేస్తావో... నన్నేం చేయ మంటావో!"

"సార్ పోనీ... పోనీ... ఇన్ని బాంకుల్లో ఎక్కౌంట్లు న్నాయి కదా! ఎవరినైనా రిక్వెస్ట్ చేస్తే ఓవర్ డ్రాఫ్ట్ ఇస్తారేమో!... పోనీ అలాకాక పోయినా... మీరు ష్యూరిటీగా వుండి నాకు లోన్ ఇప్పించినా సరే..." ఆశగా అడిగాడు.

"అదీ చూద్దాం! ఏదైనా తాకట్టు పెడితే తప్ప లోన్ ఇయ్యరు! ఉన్న సేవింగ్ సర్టిఫికెట్లూ, షేర్లూ అన్నీ మొన్న అబ్బాయి డొనేషన్‌లోకే పోయాయి! అయినా నా శాయశక్తులా ప్రయత్నిస్తాను!"

"థ్యాంక్యూ సార్... థ్యాంక్యూ!" నీరసంగా బయటకు నడిచాడు చిట్టిబాబు. దొరగారు మాత్రం ఏం చేస్తారు! ఆయన తన దగ్గర ఒక్క విషయమూ దాచలేదు. ఆయన చెప్పినవన్నీ నిజమే!

కాని... అంత పలుకుబడి వున్న దొరగారు తనకి తప్పక లోన్ ఇప్పిస్తారు... ఇన్నాళ్ళలో... ఇన్నేళ్ళలో... ఒక్కసారీ అన్నమాట తప్పలేదు దొరగారు... ఈసారి మాత్రం ఎందుకు తప్పతారు...

** ** ** **

మూడు రోజులు... నాలుగు రోజులు... గడచి పోయాయ్!

దొరగారి బంగ్లాలోంచి కబురులేదు. తనంత తాను వెళ్ళి అడుగుదామంటే ఆయనను విసిగిస్తున్నానను కొంటారేమోనన్న భయం...

ఫీజులు కట్టే ఆఖరి రోజూ దగ్గర పడిపోతోంది. అయిదో రోజు ఇక ఆగలేక దొరగారి ఎక్కౌంట్లున్న బాంకులకి బయల్దేరాడు చిట్టిబాబు. అన్ని బాంకుల వాళ్ళకు తరచుగా వచ్చే చిట్టిబాబు తెలుసు.

"సార్! మా దొరగారు... ఏమైనా చెప్పారా?" మొదటి బాంకులో అడిగాడు.

"ఏమైనానా? ఏ విషయం?" ఆశ్చర్యంగా అడిగారు అక్కడి వాళ్లు.

"ఏదైనా లోన్ గురించి?"

"లోన్ గురించా? లేదే?... రెండు రోజుల క్రితం బాంకుకి వచ్చారు కూడానూ! అప్పుడూ ఏమీ అడగ లేదే!"

"రెండు రోజుల క్రితం వచ్చారా? అయినా అడగ లేదా? ఎందుకు?" ఆశ్చర్యంగా అనుకొన్నాడు చిట్టిబాబు.

రెండో బాంకులోనూ అదే జవాబు... "నిన్ననే వచ్చారు... లోన్లూ, ఓడీల గురించి చాలా సేపు మాట్లాడుకొన్నాం కూడాను... అయినా లోన్ కావాలన్న విషయమే చెప్పలేదే!" మూడో బాంకులో... నాలుగో బాంక్‌లో... అసలు వాళ్ళ దగ్గరికి వెళ్ళనూ లేదు... ఏ ఫోనూ చెయ్యలేదు...

దొరగారు బిజీగా వుండి బాంకులకి వెళ్ళడం కానీ, ఫోన్ చెయ్యడం కానీ కుదరలేదేమో అనుకొన్నాడు మొదట! కాని ఆయనే స్వయంగా వెళ్ళారు! పోనీ తన లోన్ విషయం అడగడం మరిచిపోయారేమో అను

